కథ

# స్నేహానికి నిర్వచనం...

వి.భారతీ శర్మ

అప్పుడే వర్షం వెలిసింది, వానాకాలపు చివరి. రోజులు. నీలాకాశంలో... తెల్ల మబ్బులు మహా సాగరంలో... నావల్లా ప్రయాణిస్తున్నాయి. అలాంటి దృశ్యం చూడటం నాకు చిన్నప్పటి నుండి చా సరదా!

సరదానే కా చూసినపుడు ఏదో కవిత్వం పుట్టుకొస్తు వుంటుంది!, నేనేదో పెరల్ బక్ అంతటి మహా రచయిత్రిని అయిపోదామనే ఆరాటం కాదు గానీ నాలోని రసజ్ఞత అలా తెల్ల పేపర్లని నల్లపరిచేది!

"నీలాగా ప్రతీదీ అలా కళాత్మకంగా చూడటం అందరికీ చాతకాదే వసూ" అని పొగిడేది కన్య.

బాల భాస్కరుని లేత కిరణాలతో పులకించిపోయే ప్రకృతీ, ఆధునిక చిత్రకారుని చిత్రపటంలా వున్న సంధ్యారుణ రంగుల అలరింపూ, కోయిల కూతలూ, కొమ్మల పూతలూ, మల్లెల ఘుమ ఘుమలూ, నవజీవనానికి నాంది పలికే వసంతమూ, గ్రీష్మంలోని దక్షిణ పవనాలూ, వర్షఋతువులోని కర్షకుని హర్షం, భూమాత పులకింతలూ, హేమంతంలోని చామంతుల తివాసీలూ, మంచు ముత్యాల పచ్చికలూ, పున్నాగపు సౌరభాల వెన్నెల వెదజల్లే మధుర శారద రాత్రులూ, రేపటి చిగురింపు కోసం ఆకులు రాల్చిన మహావృక్షాలూ, ఏ ఋతువు లోనైనా ఎప్పుడైనా, ఎక్కడైనా జ్ఞాపక ముంచుకునే నాప్రియ నెచ్చెలి కన్య!



నేను స్కూలు ఫైనల్ చదివే రోజుల్లో నాన్నగారికి ఈ వూరు బదిలీ అయింది. కన్యకూ. నాకు స్నేహం ఎలా అయ్యిందో చెప్తే ఎవరికైనా నవ్వొస్తుంది మా స్నేహానికి కారణం నా జడ! కన్యకు నా జడ అంటే తెగని ఇష్టం! నాజడే కాదు, నల్లని పట్టు కుచ్చుల్లాటి నొక్కులు లేని నిడుపాటి నా కురులు తన కిష్టమట! మొదటి రోజు నన్ను చూడగానే తన ప్రక్కన కూర్చోమని ప్రాధేయపడింది.

క్లాసులో చెప్పే పాఠాలు శ్రద్ధగా వినటం వరకే... ఇంటి దగ్గర ఓ గంటైనా శ్రద్ధగా చదివేది కాదు కన్య. లెక్కల్లోనూ, ఇంగ్లీషులోనూ మంచి మార్కులు వచ్చేవి. నాకు సైన్స్, తెలుగులో మంచి మార్కులు వచ్చేవి.

డ్రిల్ పీరియడ్‌లో గర్ల్స్ అంతా టెన్నికాయిట్ కేరమ్స్ ఆడుతుంటే, నేనూ, కన్యా స్కూలు ప్రక్కనే వున్నది వాగు ఒడ్డున చింత చెట్టు క్రింద చేరే వాళ్ళం!

నేను దూరాన వున్న నీలి 'కొండల్ని తన్మయత్వంతో చూస్తూ వుంటే.... అది చెట్టుమీద చింత కాయల్ని 'నక్కా, ద్రాక్షపళ్ళ' కథలో... నక్కలాగా చూసీ, చూసీ ఏ పిల్లాడ్నో పట్టుకొచ్చి చింతకాయలు కోయించేది.

ఆ తర్వాత ఎంతసేపో చింత కాయల రసాస్వాదనలో మునిగి పోయే వాళ్ళం!

తినగా,తినగా మిగిలినవి జామెట్రీ బాక్సుల్లో దాచుకునే వాళ్ళం.

మేము పరీక్షలు వ్రాసి స్కూలు జీవితానికి గుడ్‌బై చెప్పి, విశ్రాంతి తీసుకుంటోన్న ఎండా కాలపు రోజులవి! తరచూ కన్యా నేనూ దీవాగు దగ్గరకు వెళ్ళి వచ్చే వాళ్ళం!

సాహిత్యమంటే నాకు చాలా ఇష్టం. శరత్, బంకిమ్, బాపిరాజు, రవీంద్రనాథ్ టాగూర్ రచనలు ఏవి చదివినా నాన్నగారు అడ్డు చెప్పేవారు కాదు, ఆయన కూడా సాహితీ ప్రియులే!

నేను అప్పుడప్పుడూ వ్రాసే 'కవితలు' నాన్నగారికి చూపేదాన్ని. వారు నన్ను ప్రోత్సహించేవారు.

కన్యకు చూపితే వాటిని పాడి, యాక్షన్ చేసి నన్ను కడుపుబ్బ నవ్వించేది.

ఇంకా కన్యరాలేదేమాని ఎదురు చూస్తోన్న సాయంత్రమది! హఠాత్తుగా వచ్చి కళ్ళు మూసింది.

ఠక్కున తనపేరు చెప్పటంలో మాధుర్య మేముందీ?

'సంధ్యా దేవి, కాంతి కిరణం' ఇక ఏమీ చెప్పనీ కుండానే ఆ చేతులు నా చెవులు మెలేసినయ్.

నా జడ గుంజి వదిలింది. అది చాలా హుషారుగా వున్నప్పుడు చేసే చర్య అది.

ఈ రోజు దాని అలంకరణ క్రొత్తగా వుంది. చెవులకు జూకాలూ, క్రొత్త బట్టలు కట్టుకుంది.

నేను ఎగాదిగా చూస్తూ వుంటే నవ్వుతూ అంది 'జానకి వచ్చాడు' అని.

'నీ ముఖం, జానకి వచ్చాడు ఏమిటి? జానకి వచ్చింది అను' ఇంతకి ఎవరూ? చుట్టాలా?'

'కాదు లేవే! ఆడో మొగో నీవే చూస్తావుగా రామరి'! నా చేయి పట్టి లాగింది.

"ఉండు మరి నేను కూడా తయారు కావద్దా? వాళ్ళ ముందుకు ఇలాగేనా రావటం?' అని ఓణి మార్చుకుని, ఫేస్ పౌడర్ వేసు కుంటూంటే నా వేపే చూస్తూ, అమ్మతో ఇలా అంది.

"చూడండి ఆంటీ, అసలే తెల్లగా వుంటుందా! అంతంత పౌడర్ ఎందుకు చెప్పండీ? అదన్న మాట నీవు తెల్లగా వుండటానికి కారణం! కోటింగ్ మీద కోటింగ్ నేను కూడా అలాగే వేసుకుంటే తెల్లగా అయిపోతానంటారా ఆంటీ?" ముగ్గు రం నవ్వుకున్నాం దాని మాటలకి.

అమ్మకు కన్యంటే చాలా అభిమానం.

'నీకేం తల్లీ లక్ష్మీదేవిలాగుంటావు, తెలుపులో ఏముంది? కళగల ముఖం నీది.'

అమ్మ అప్యాయతతో తల నిమిరింది. ప్రతి మాతృ హృదయం ఎవరి పిల్లనైనా ప్రేమించ గలిగేది గానే వుంటుంది.

సహజంగా కన్య వాళ్ళమ్మ నన్నెప్పుడూ ప్రేమగా చూస్తూ అంటూ వుంటుంది 'బంగారు బొమ్మ ఎవరు చేసుకుంటారో కాని'

వాళ్ళెంతో సంస్కార వంతులు కన్యావాళ్ళ నాన్నగారు వకీలు! పైగా ఆగర్భ శ్రీమంతులు. మా నాన్నగారు తాలుకాఫీసు గుమాస్తా! మేము సామాన్యులం!అయినా మేమంటే ఎంతో అభిమానం వదిన గారూ, అన్నయ్యగారూ అనే పిలుపులోని మాధుర్యాన్ని అమ్మా, నాన్నగారు పొందు తున్నారంటే వాళ్ళు ఎంత నిగర్వులో చాటి చెప్తుంది.

గ్రిల్స్ తీసుకుని లోపలికి అడుగు పెట్టగానే వరండాలోని ఈజీ చైర్‌లో ఓ అందమైన అబ్బాయి చేగోడీలు తింటూ పుస్తక పఠనంలో లీనమై వున్నాడు! మా అలికిడి విని తలెత్తి పలకరింపుగా నవ్వాడు.

'ఇదిగో జానకీ...మా స్నేహితురాలు వసుంధర.' కన్య అతనికి పరిచయం చేసింది.

నేను బిడియంగా నమస్కారం చేసాను. నా నమస్కారాన్ని చిరు నవ్వుతో స్వీకరించాడు ఓ పక్క చేగోడీలు తింటూనే.

'మీరు కూడా టిఫిన్ చేయండి ప్లీజ్... కంపెనీ' అన్నాడు.

కన్యలోపలికి వెళ్ళింది. నా వేపు పరిశీలనగా చూస్తూ 'కూర్చోండి' అన్నాడు.

నేను అలాగే నిలబడిపోయాను సిగ్గుతో.

'మీకు నిలబడటం చాలా ఇష్టం అనుకుం టాను' అన్నారు చేగోడీ కొరుకుతూ.

నేను మౌనంగా నిలబడి కన్యకోసం ఎదురు చూస్తున్నాను.

'సారీ, పాపం మీకు చెవులు కూడా వినపడ వనుకుంటాను' అతని మాటలకు ఫక్కున నవ్వు వచ్చింది.

నవ్వును ఓణీ కొంగుతో ఆపుకున్నాను. కన్య చేగోడీల ప్లేట్లతో వచ్చింది.

పని పిల్లాడు నీళ్ళ గ్లాసులు టీ పాయ్ మీద వుంచి వెళ్ళాడు. చెయ్యి పట్టి నన్ను కుర్చీలో కూర్చో పెట్టింది కన్య.

"చూడు కన్యా! మీ స్నేహితురాలికి కాళ్ళు నొప్పెట్టి వుంటాయ్. తొందరగా తినమను... ఎనర్జీ కోసం" అన్నాడు.

నాకు చాలా వుడుకు మోత్తనంగా వుంది. వచ్చినప్పటి నుండీ ఆట పట్టిస్తున్నాడు.

నా ఫీలింగ్ గమనించిన దానిలా అంది కన్య 'పో! జానకి! అదసలే సిగ్గుపడ్తూంటే నీలాగా



మావేమీ బాన కడుపులు కావు చేగోడీలంటే అసలే మాకు ఇష్టం లేవు' అంది చేతులు తిప్పుతూ.

ఓ అదా సంగతి.ఏదీ ఓ ప్లేటిలా ఇచ్చేయండి' చేయి చాచాడు.

కన్యమూతి మూడు వంకర్లు తిప్పుతూ అంది. 'అసలు అమ్మచేసే చేగోడీలూ, కొరివి కారం తినటానికే వస్తావు !"

"ఓ అయామ్ సారీ! ఈ సారి వచ్చినప్పుడు ఈ రెండూ తినటం మానేసి సున్నుండలూ, కజ్జికాయలూ చేయించుకు తింటా"

"లేకపోతే తిండిపోతువి, తినే వసూ! ఇవన్నీ తినేస్తాడు ' నేను తినటానికి సిగ్గుపడ్తూంటే... నేనలా తోటలో తిరుగుతూ తింటాను" అని పుస్తకం చేతిలోకి తీసుకుని వెళ్ళి పోయాడు.

అతను వెళ్ళిపోగానే నేనన్నాను 'ఏమిటే ఆ ఆడపేరు?'

"ఆడపేరు కాదే మొద్దూ 'జానకీ నాథ్' తెలుసా! మా అత్తగారి ఏకైక సంతానం. అంటే కైక సంతానం అనుకునేవు."

దాని మాటలకు నవ్వు వచ్చింది. 'ఏ వూరి నుంచీ రాక?

హైదరాబాద్ మహానగరం నుంచి. ఒకసారి నీకు చెప్పాను జ్ఞాపకంలేదేమో. మా అత్తయ్యా వాళ్ళూ హైదరాబాద్‌లో వుంటారనీ... నీలాగా జానకికి సాహిత్యమంటే చాలా ఇష్టం!. ఎమ్ఎస్‌సి చేస్తున్నాడు.'

"మరి నీవు జానకీ అని పిలుస్తా వెందుకూ?"

'పోదూ వాళ్ళమ్మగారు ఆడైనా, మొగైనా ఆయనే కదా అని అలా ముద్దుగా పిలుస్తారు! మేమంతా అలాగే పిలుస్తాం.'

"నీవు బావా అంటే పోలా."

"అది అలా జానకీ అనటం నాకు నచ్చలేదు చిన్నప్పటి నుండీ జానకీ అని పిలిచి ఇప్పుడు బావా, గీవా అనటం నాకేం బాగోదు'.

మా ప్లేట్లు ఖాళీ అయినాయ్.ఆ రాత్రి నేను చాలాసేపు ఆలోచిస్తూనే వున్నాను.

కన్యకు చక్కని బావ వున్నాడు. పెద్ద చదువు. ఎంత అందంగా వున్నాడంటే ఏమి చెప్పాలి?

నా వంటి రంగుతో పోటీ పడేరంగు. అమ్మ అంటూ వుంటుంది, చక్కని చెక్కిన నాసికని చూస్తే చాలు 'కోటేరులాంటి ముక్కు' అని.

అచ్చు అలాగే వుంది జానకి ముక్కు.

నాకు నవ్వొచ్చింది నేను కూడా జానకి అని అనుకున్నందుకు. ఒకవేళ నేను పిలిస్తే ఏమని పిలవాలి? 'మీరు' కరెక్టు. అలాగే పిలుస్తాను.

ఎప్పుడు తెల్లవారుతుంది?మనస్సు పరుగులు పెడ్తోంది. కన్య ఇంటివైపు ఎందుకీ ఆకర్షణ!

మిట్ట మధ్యాహ్నం వేడిగాల్పులు, కన్యవేశం ఆటకు?

కన్య ఎదురుగా వచ్చి సారీ చెప్పింది. జానకి నన్ను కూడా పిలవ మన్నాడట.


దాని రూమ్‌లోకి వెళ్ళాం. బోర్డు మీద కాయిన్స్ పేర్చి వున్నాయ్ ఆటకు సిద్ధంగా.

జానకిని పిలుచుకొచ్చింది. గేమ్ ఆడాలంటే నాల్గోవ్యక్తి కావాలి.

దక్షిణం వైపు పెద్ద కిటికీ వుంది. అక్కణ్ణుంచి చూస్తే మామిడి చెట్ల నీడల్లో గాలి పటం ఎగరవేస్తూ టింకూ వాణ్ణి బతిమిలాడుతూ కన్యా కనిపించారు.

అలా చూస్తూ నిలుచున్న నేను 'వాళ్ళు వచ్చే వరకూ మనం ఆడకూడదూ? జానకి ప్రశ్నకు "ఇంత అందమైన స్నేహితురాలున్నదని తెలియదు." అతని పొగడ్త నాకు ఏ మాత్రమూ నచ్చలేదు. కానీ హృదయంలో ఏమూలో కించిత్ గర్వం!

ఆరోజు కేరంలో టింకూ, జానకీ రెండుసార్లు, మేము ఆరుసార్లూ... ఓడిపోవటం జరిగింది.!




వాళ్ళ వెక్కిరింతలూ, మాపుడుక్కోవటాల్తో గడిచింది ఆరోజు.

మర్నాడు సాయంత్రం మామిడి చెట్టుకి వున్న ఊయాల వూగటం. పెద్ద పెద్ద వూపులు, అదో కేరింత! తరువాత టెన్నికైట్, అలా జానకి నాకు స్నేహితుడయ్యాడు. మున్పటి భయం పోయింది. కానీ దానిస్థానే మరేదో నా హృదయంలో చోటు చేసుకుంది

వూయల వూపేప్పుడు జడ లాగటం, దాగుడు మూతల్లో చెవి మెలెయ్యటం నా స్వీట్ సిక్స్‌టీన్‌కి మేలుకొలుపు.!

ఆ వయస్సులో వూ బాలల చూపులూ, చిలకమ్మల వూసులూ, జలపాతాల గలగలలూ, నీలాకాశపు నక్షత్రమాలలు, సమస్త ప్రకృతీ తమదే!

ప్రతి రోజూ జానకితో అలాగే ఆడుకుంటూ వుండే వాళ్లం.!

జానకి వెళ్ళి పోయేరోజు వచ్చింది.

కన్య ముఖం కూడా నా ముఖంలాగే వాడిపోయింది. అంటే కన్యకు కూడా జానకి వెళ్ళిపోవటం చాలా బాధగా వుందన్న మాట!

జానకి మాకు పార్శిల్సు పంపాడు. కన్యకు ముత్యాల హారం, నాకు రష్యన్ కథానికలు. కన్య చాలా సంతోషంగా వుంది. కానీ దాని కంటే నేను ఎక్కువ సంతోషంతో వున్నానవి దానికేం తెల్సు!

రిజల్ట్స్ వచ్చినాయ్, ఇద్దరం సెకండ్ క్లాస్‌లో పాసైనాం! నన్ను పొరుగూరు పంపి కాలేజీలో చదివించే స్థోమత నాన్నగారికి లేదు. కన్యకు చదవాలని లేదు. అలా మా చదువులు ఆగి పోయినయ్.

జానకి నాథ్ సంక్రాంతికి రావటం వకీలు గారి కుటుంబాన్ని ఆశ్చర్యంలో ముంచింది.

ఎప్పుడైనా పదిసార్లు పిలుస్తే ఒకసారి వచ్చేవాడు, ఇలా రావటం వాళ్ళమ్మాయి అదృష్టమేననీ, కాబోయే అల్లుడికి అత్తవారి మీద ఆధారం ఎక్కువైందనీ వాళ్ళు అనుకుంటు న్నట్లుగా వుంది.

కన్యను జానకీనాథ్‌కే ఇవ్వాలను కుంటు న్నారట. దానిక్కూడా బావంటే చాలా ఇష్టం అట. అతని మీద దానికుండే అప్యాయత ఇంతా అంతా కాదని కన్య వాళ్ళమ్మ అమ్మతో అందంటే!

అమ్మ నోటి నుండి వింటోన్న ఆ మాటలు నా చిన్న హృద యంలో సంచలనం రేపినయ్.

దానికి కారణం ఏమిటి? కన్య మీద ఈర్ష్యనా- జానకి నాథ్ మీద ప్రేమనా?

ఈసారి జానకి నాథ్ వచ్చి రెండు మూడు రోజులైనా కన్య వద్ద నుండి ఏ పిలుపూ లేదు.

జానకిని చూడాలని వున్నా పిలవండే ధైర్యం ఎలా?

స్నేహితురాలి వంకతో వెళ్ళ వచ్చు. కానీ ...కి నా మనస్సు ఒప్పలేదు. అయినా జానకిని ... చూడాలి? కన్యకు కాబోయే భర్త.

జానకీ నాథ్ వచ్చిన నాల్గోరోజు సాయంత్రం టింకూ వచ్చి "అక్క రమ్మంది అక్కా!" అన్నాడు.

వెళ్ళక తప్పలేదు. ఇంటి ముందు తోటలో జాజి పందిరి దగ్గర పూలు తెంపుతూ కన్పించింది కన్య.

దాని దగ్గరకే వెళ్ళాను, నన్ను చూసి స్టూలుదిగి, పూలబుట్ట నాకిచ్చి గార్డెన్ చైర్స్ చూపిస్తూ 'ఇక్కడ కూర్చోవే వసూ; దారపుండ తెస్తా పూలల్లు కుందాం' అని లోపలి కెళ్ళింది.

పూలు తీసుకుని కుర్చీలో కూర్చున్నానో లేదో జానకీ నాథ్ వచ్చాడు.

లేచి నమస్కారం చేశాను. జానకీ నాథ్ నవ్వుతూ అన్నాడు 'నేను వచ్చింది మీకు తెలియదను కుంటాను.'

'తెలుసు.'

'మరి ఎందుకు రాలేదూ?'

నేను మౌనంగా వుండిపోయాను. నాలో దుఃఖం పొర్లింది. అణుచు కున్నాను. అతనియెడల నాకు ఎంత ప్రేముందో ఎలా చెప్పాలి?

ఎందుకు రాలేదో ఏ అభిమానంతో రాలేదో ఎలా చెప్పాలి?

'కూర్చో వసుంధరా.'

అతను చెప్పినట్లుగా కూర్చుండి పోయాను. జానకీనాథ్ చేతిలో ఏదో పుస్తకం. దాన్ని క్రీగంట చూశాను.

అతను కూడా అక్కడే ఓ కుర్చీలో కూర్చున్నాడు. కన్య దారం తెచ్చి పూలు అల్లుతూ అంది 'మా జానకి వచ్చి మూడు రోజులైంది.'

"ఊ" అన్నాను.

జానకీ నాథ్ నావేపు చూస్తూ 'వసుంధరా నీకోసం ఈ పుస్తకం తెచ్చాను తీసుకో' అని నాచేతి కిచ్చాడు.

నేను దాన్ని తీసుకున్నా అది ఒక మహాకవుల గేయ సంపుటి.

కన్య పూలల్లుతూనే వుంది.

'కన్యా'అని పిల్చాడు జానకీనాథ్.

ఏమిటన్నట్లు పూలు అల్లటం ఆపి అతని వంక చూసింది.

'ఒక గ్లాసు మంచి నీళ్ళు ప్లీజ్.' అభ్యర్ధన లాంటి ఆర్డర్.

కన్యలోనికి వెళ్ళింది.

జానకీ నాథ్ నావేపు చూస్తూ కన్య వచ్చేలోపు నీకో సంగతి చెప్పాలి ఆ పుస్తకంలో ఓ లెటర్ వుంది.! దాన్ని జాగ్రత్తచేయి అర్థమైందా?

మెల్లగా చెప్పే ఆ మాటల తియ్యదనం ఒంటిని ఝల్లుమన్పించింది. హృద యం వేగంగా కొట్టుకుంది.

కన్య నీళ్ళ గ్లాసుతో వచ్చింది. అందుకుని "థాంక్సు "చెప్పాడు.

నేను అక్కడ కూర్చోవటం ఏమంత మంచిది కాదు.

ఆ పుస్తకం కన్య అడిగి తీసుకు చూస్తే- సభ్యతగా వుండదు! లేచి నిలబడ్డాను.

"కన్యా వెళ్తానే! అమ్మ చెప్పిన పని సగంలో వదిలేసి వచ్చాను నీవు రమ్మన్నావని పిలుస్తే"!

కన్య విచిత్రంగా చూసింది. 'నేను రమ్మన్నానా? ఎవరు చెప్పారూ'?

'నేను బిత్తరపోయాను.'అది. అలా అడగటం నాకు చాలా అవమానం అన్పించింది.

'టింకూ'

నా జవాబుకు జానకీ నాథ్ ఇబ్బందిగా కదిలి అన్నాడు

'నేనే కబురు చేశాను నీవు రమ్మంటే వసుంధర వస్తుందని! క్షమించాలి మీరిద్దరూ.

కన్య జానకీ నాథ్‌ని ఓ క్షణం చూసి పూలు అల్లసాగింది.

నేను వెళ్ళి వస్తానని చెప్పి యాంత్రికంగా కదిలాను అక్కణ్ణుంచి.

రాత్రి పదిగంటల వరకూ ఆపుస్తకాన్ని చూడటం పడలేదు. ఏదో చదువుతున్నట్లుగా పుస్తకాలు ముందు పెట్టుకు కూర్చున్నాను.

ఆ పుస్తకంలోని లెటర్ తీసి చదివాను.

వసుంధరా!

సాహిత్యాభిలాషివైన నిన్ను చూస్తుంటే అడివి బాపిరాజు గారి 'నారాయణ రావు' నవలలోని కథా నాయకి శారద జ్ఞాపక మొస్తుంది.

నువ్వు నాకు చాలా ఇష్టం!నా మీద నీ ఇష్టాన్ని నీ చూపులతోనే గ్రహించాను.

అది నా ఊహ కాకూడదని దేవుణ్ణి ప్రార్థిస్తాను. ఎట్టి పరిస్థితులలోనైనా సరే, పెద్దవాళ్ళ నెదిరించైనా సరే నిన్ను నేను వివాహం చేసుకుంటాను. దీనికి నీవు జవాబు రాయకుంటే నీ అయిష్టంగా గ్రహిస్తాను! దీని వెనుక నా అడ్రసు ఇస్తున్నాను —జానకీనాథ్.

ఆ వుత్తరం రెండు మూడు సార్లు చదువుతున్న నా మనస్సు మూగ పోయింది.!కనులు చమర్చినయ్.

ఆ ఉత్తరాన్ని పదిలంగా పెట్టె అడుగున దాచేశాను.

వరించి వచ్చిన అదృష్టం! నాలాంటి నిర్భాగ్యురాల్కి కోటీశ్వరుని హృదయంలోకి స్వాగతం!

ఆ మర్నాటి మధ్యాహ్నం అమ్మ నాన్న గారికి భోజనం వడ్డిస్తూ అంది.


"జానకీ నాథ్ వెళ్ళిపోయాడట.' రెండేళ్ళ వరకూ పెళ్లి చేసుకోను. పిహెచ్‌డీ చేస్తాను. ఆ తరువాతే వుద్యోగం... పెళ్లి!. కన్యకు మీరు పెళ్లి చేసేయండి... నా కోసం ఆగొద్దు, నేను స్టేట్స్‌కి వెళ్ళాలను కుంటున్నాను అని కూడా అన్నా డట.. పిల్లాడికి ఇవేం పెడ బుద్దులు పిల్చి పిల్లనిస్తామంటే?" వదినగారు, కన్య కూడా చాలా దిగులుగా వున్నారు.

అమెరికా వెళ్లి... అమ్మ ఏమేమో చెప్తూనే వుంది. నా హృదయం కెలికినట్లయింది.

కన్య ముఖమే కనపడుతోంది దీనంగా. కన్యకు జానకీ నాథ్ అంటే అంత ఇష్టమా? అతని మీద దానికి ప్రేమ లేకుంటే ఎంత బావుణ్ణు! నాలో ఏదో భయం.

నాకు ఫ్లూ వచ్చి రెండు మూడు రోజులు మంచంలో నుండి కదల్లేక పోయాను.

ఏదో మగతగా వుండి అర్థంలేని భయాలు, జానకి పెళ్లి చేసుకుని అందమైన ఇంట్లోకి నడిపించుకు వెళ్తున్నట్లు... వకీలు గారి కుటుం బం మమ్మల్ని దుమ్మెత్తి పోస్తు న్నట్లు, కన్య దీనమైన ముఖం,ఇలా రకరకాలుగా కలలు వస్తూ వుండేవి. మనస్సు కలతగా వుండేది. అమ్మ జావ



తేస్తే గంటసేపు పిసిగించి చివరకు తాగేదాన్నే కాదు.

'ఇప్పటికి నాల్గు రోజులమ్మా, పట్టిన జ్వరం వదలటం లేదు కడుపులో ఏమీ లేదు. కాస్త కాఫీ తాగినా చాలు. అట్లా నిస్సత్తువగా పడుకునుంటే నా కాళ్ళూ,చేతులూ ఆడటంలేదు.'

అమ్మ ఎవర్తో అనటం లీలగా వినపడ్తోంది. మెల్లగా కండ్లు తెర్చి చూశాను. కన్య! నా పెదవులపై చిరునవ్వు నిల్చింది.

అది కూడా నవ్వుతూ నా మంచం పట్టెమీద కూర్చుని నుదిటి మీద చేయివుంచి జ్వరం చూసింది.

'ఏమీ తాగకుండా ఆంటీని ఎందుకలా పిసిగిస్తున్నావ్? నీరసం ఎక్కువైనా జ్వరం జారదట. కాఫీ తీసుకురా ఆంటీ నేను తాగిస్తాను' అంది.

కన్య అప్యాయతకు నా కళ్లు చమర్చినయ్. అమ్మ హడావుడిగా కాఫీచేసి తెచ్చింది.

లేచి కూర్చుని దానిచేత కాఫీ అంతుకుని త్రాగాను. అమ్మ కళ్లు ఆనందంతో మెరిశాయి.

'వసూ, ఎంత చిక్కిపోయావే, ఈ ఫ్లూ ఇంతే' నాచేయి నిమురుతూ వుండిపోయింది కన్య.

పథ్యం తిన్నాను, యధా ప్రకారం కన్య నా దగ్గరకు వస్తోంది. తీరు బడైనప్పుడు సాయంత్రాలు వాగు దగ్గరకు వెళ్తూనే వున్నాము.

నా మనస్సులోని సంశయం అలాగే వుండి పోయింది.

జానకీనాథ్ ఎడల కన్య అభిప్రాయం? కన్యలో ఏదో మార్పు!

ఒకరోజు సాయంత్రం -అలవాటుగా వాగు దగ్గరకు వెళ్ళాం.

కన్య నడిగాను, "కన్యా, మీ బావ జానకి వుత్తరాలు వ్రాస్తున్నాడా?" అని.

"లేదు."

"ఎందుకు ?"

"నాన్నగారే వ్రాయటం లేదు. నన్ను మా బావకిద్దామనుకున్నారు. ఇప్పుడు కాదూ అంటే వాళ్ళ మనస్సు బాధ పడదూ?" అంది.

'నీ కిష్టముండాలిగా?'

'నా ఇష్టందేముంది? అవతలి వాళ్ళ కుండాలిగా.'

**ఊయల ఊపేప్పుడు జడలాగటం, దాగుడు మూతల్లో చెవి మెలెయ్యటం వ స్వీట్ సిక్స్‌టీన్‌కి మేలుకొలుపు!**

కొట్టుకునే హృదయాన్ని అదిమి పడ్తూ అడిగాను కన్య, విజం చెప్పు మీ బావంటే అంత ఇష్టమా?'

రెండు చేతుల్తో ముఖం దాచుకుని నా పళ్ళో వాలిపోయి వెక్కివెక్కి ఏడ్వసాగింది.

నా ప్రశ్నకు ఇక ఏ జవాబు కావాలి! దాని హృదయాన్ని అర్థంచేసుకున్న నేను చలనం లేకుండా వుండిపోయాను. సమస్త ప్రకృతీ స్థంభించిపోయింది. జీవం లేని నాచేయి దానితల నిమురుతూ వుంది. కొద్దిసేపటికి దాని దుఃఖం తగ్గి చెప్పింది.

జానకి లేందే నేను బ్రతకలేను ఈ సంగతి అతనికెట్లా తెలియాలి? నేనో జడ పదార్థాన్నిగా, ముఖ్యంగా ఏమీ తెలియని మొద్దుగా వూహించు కున్నాడు. నేనెట్లా నచ్చుతాను?"

దానిమాటలు నావెన్ను చర్చినట్లుగా ఫీల య్యాను.

ఇక నేను జానకీనాథ్‌కి తెలిపేదేముంది? నా నిరుత్తరతే జవాబు! నా తిరస్కారమే కన్య పాలిట వరం! నా స్నేహితురాలికి అన్యాయం చేసే కుసంస్కారం నాలో లేదు.

నా హృదయంలో ఏదో ఆవేదనా, విరక్తీ...

రచనలు చేయటం నా మనస్సు పూరటనిచ్చేది.

వాటిని ఫెయిర్ చేయటమనేది వుండేదా కాదు.

కన్య ఒకసారి అంది 'నీవు రాసి ఏం లాభం? పత్రిక కన్నా పంప కూడదూ? కనీసం ఫెయి కాపీ కూడా చేయన్.'

నేను నవ్వి వూరుకున్నాను.

వసూ, నాకు ఏమీ తోచటంలేదే. నేన చేయనా ఫెయిర్ కాపీ?'

నాకెంతో సంతోషం వేసింది. అంతకంటే ఇంకేం కావాలి? దాని హైటింగ్ కూడా ముత్యాల వుంటుంది. ఆనందంగా ఒప్పుకున్నాను.

ఒక్కో రచనా ఇంటికి తీసుకెళ్ళి దా ఇష్టమున్నన్ని రోజులుంచుకుని ఫెయిర్ చేసేది.

దాని ప్రోద్బలంతో రెండు మూడు కథల ఒక పత్రికకు పంపాను తిరిగి 'వాపస్' వచ్చినయ్

నా నిరుత్సాహానికి నాన్నగారు అనేవారు 'తిరిగి వచ్చినంత మాత్రాన బాగోలేనట్ల కావు.... నీకు తెల్సిన ఆ పత్రికకే ఎందుక పంపుతావు! వేరే దేనికైనా పంపి చూడు'! అ ప్రోత్సహించే వారు. మా సంభాషణ విన్న అమ్మ మూతి తిప్పుతూ 'చాలు గానీ దాని కేదైన సంబంధం చూడండి' అని నత్తిడి చేసేది.

ఇలా రెండేళ్ళు యాంత్రికంగా గడిచినయ్.

నేను వ్రాస్తూనే వున్నాను. కన్య దిద్ది పెడ్తూనే వుంది.

హైదరాబాద్ చూసేనెపంతో నకీలుగారి కుటుంబం రెండుసార్లు వెళ్ళొచ్చారు.


కన్య అక్కడి విశేషాలు చెప్పేది కాని, జానకీ నాథ్ గురించి ఒక్కమాట కూడా చెప్పలేదు నేను అడగలేదు. కానీ నా హృదయంపై పెద్ద బరువు దానిని మోసే సత్తా ఏదీ!

కన్య యధాప్రకారం వచ్చేది. ఎప్పటిలాగానే మాట్లాడేది. నేనూ అంతే. పెళ్లి బట్టలూ, నగల ముచ్చట్లూ మాట్లాడుకునే వాళ్ళం.

కన్యను అమ్మ పెండ్లి కూతుర్ని చేసి చీరా, జాకెట్టు పెట్టింది. కళ్యాణ తిలకం దిద్దుకుని చిరు నవ్వుతో కన్య చూడముచ్చటగా వుంది.

ఆరోజు నా హృదయం ఏదో అనిర్వచనీయ మైన ఆనందంతో తేలియాడింది. నా మనస్సులోని మాలిన్యాన్ని పూర్తిగా కడిగివేసి కన్యశుభాన్నే మనస్పూర్తిగా కోరుకున్నాను.

కన్య పెళ్ళయి వెళ్ళిపోతుంది. నాకు దుఃఖం



పెళ్లిచికింది.

కన్య నేనూ మూగగా చాలాసేపు వుండి పోయాం.

వీడ్కోలప్పుడు నేను జానకీ నాథ్ ముఖంలోకి చూశాను. స్నేహ పూర్వకమైన చిరునవ్వు తప్పించి అతని వదనంలో నాకు మరేదీ కానరాలేదు.

ఆ. తరువాత సంవత్సరం నా పెళ్లి వరకట్న సమస్యతో ఆగిపోయింది. మా నాన్న గారికి నాకు తగిన వరుణ్ణి తీసుకు రావాలని కోర్కె!

ఆయన దృష్టిలో నాకు తగిన అంటే మంచి వుద్యోగం, అందానికీ, గుణానికీ తగినవాడు కావాలనీ.

మేమిచ్చే కట్నంలో నా అందాన్ని మాత్రమే చూసి ఎవరు చేసు కుంటారు?

అమ్మ అనేది "ఏదో మనకి తగిన సంబంధం తెండి పెళ్లాన్ని సుఖ పెట్టేవాడుగా వుండాలి. మీరు మాత్రం ఏమి పెద్ద వుద్యోగస్థులనీ? మీ గుణం చూసికాదూ మావాళ్ళు నన్ను మీకిచ్చింది'

ఆఖరికి హైదరాబాద్ నుండి మా పెద్ద నాన్నగారి వుత్తరం వచ్చింది. అక్కడేదో సంబంధం వుందనీ, పిల్లవాడు బేంక్‌లో క్లర్క్ అని బికాం పాస్ అయ్యాడు కాబట్టి ప్రమోషన్స్ వుంటాయి...బుద్ధిమంతుడు! నమును తీసుకొస్తే ఇక్కడే చూపిద్దాం. అంత దూరం రావటం ఇక్కడ వాళ్ళందరికీ కుదర్దు. అన్నీ సవ్యంగా జరిగితే ముహూర్తాలు కూడా పెట్టుకోవచ్చు ననీ.-

అమ్మ ఈ వార్తవిని చాలా సంతోష పడిపోయింది. నాన్న గారుకూడా సరేపెట్టు కున్నారు.

అనుకున్న ప్రకారం నాన్నగారూ, నేనూ హైదరాబాద్ ప్రయాణమయ్యాం. స్టేషన్‌లో దిగగానే నాకు ముందు కన్య జ్ఞాపకమొచ్చింది. దాన్ని కూడా చూడొచ్చు. ఆధాటుగా వెళ్ళి దాన్ని చకితను చేయాలి.

పెళ్లి చూపులు జరిగాయి నేను వాళ్ళకు నచ్చాను! అనాకారి కాడు. ఆరోగ్యంగా వున్నాడు. కోర్కెలు గుర్రాల్లాంటివి! వాటిని కళ్ళేలలో అదుపుచేయటం మనవిధి.

నా పెళ్లి చూపుల తతంగం ముగిసిన మర్నాడు కన్యను చూడటానికి తయా రయ్యాను. నాన్న గారికి ఏదో పనివుందని.

మా పెదనాన్నగారి అబ్బాయి రవిని తీసు కెళ్ళమని అడ్రసు చెప్పారు. మా ఆటో హిమాయత్ నగర్‌లోని అధునాతనమైన బిల్డింగ్ ముందు ఆగింది.

నాకు జానకీనాథ్ గుర్తుకొచ్చి గుండెలు వేగంగా కొట్టుకున్నాయ్. ఈ సాయంత్రం వేళ ఏ క్లబ్‌కో వెళ్ళి వుంటాడు.

కాంపౌండ్‌లో వెళ్ళగానే ఏ వ్యక్తినైతే నేను చూడటానికి కంపన చెందానో అతనే ఫియట్ కారు డ్రైవింగ్ డోర్ తెరుస్తూ కన్పించాడు.

మమ్మల్ని చూసి సంభ్రమంగా ఎదురొచ్చి ఆహ్వానించాడు.

నేను నమస్కారం చేసి అతన్ని అనుస రించాను.

అతను వరండా మెట్లు ఎక్కుతూ వెనక్కి తిరిగి నావేపు చూస్తూ అన్నాడు

'ఒక రెండు నిముషాలు ఆలస్యమైతే నేను కూడా వెళ్ళిపోయి వుండే వాడిని"

"కన్యలేదా?" నా సంశయాన్ని తీరుస్తూ అన్నాడు 'ఈరోజే వాళ్ళమ్మా వాళ్లింటికి వెళ్ళింది!'

మెట్లెక్కే నేను ఆగిపోయాను. నా వెనుక రవి.

' అదేం? అలా ఆగిపోయారు? మీ ఫ్రెండ్ లేకపోతే మా ఇంట్లో కాలు కూడా పెట్ట రన్నమాట!

నవ్వుతూ అతని వెనకే నడిచా! హాలులోకి తీసుకెళ్ళి సోఫాలో కూర్చోపెట్టాడు.

అక్కడున్న ప్రతి అలంకరణా జానకీ నాథ్ అభిరుచికి అద్దం పడ్తోంది!

ఎదురుగా వున్న సోఫాలో కూర్చుంటూ అడిగాడు "ఎప్పుడు వచ్చారు- ఎందుకు వచ్చారు"

ఎప్పుడు వచ్చిందీ చెప్పాను. ఎందుకు వచ్చిందీ చెప్ప లేకపోయాను.

కిచన్‌లోకి వెళ్ళి కాఫీ బిస్కట్స్ తెప్పించాడు. రవి పెయింటింగ్స్ చూస్తూ తిరుగుతున్నాడు.

వున్నట్లుండి జానకీ నాథ్ ఉత్సాహంగా 'ఓ నేను మరిచాను మీ కన్య రచనలకు చాలా డిమేండ్ వచ్చేలా వుంది! మొన్న 'సుమన్' పత్రికలో పడ్డ కథానికకు ఫస్టు ప్రైజ్ వచ్చింది కదా మీరు చదివే వుంటారు"

నేను విచిత్రంగా చూశాను కన్య ఏమిటీ... రచనలు చేయటం ఏమిటి!

"నా మనోభావాలు చదివినట్లుగా 'మీకు తెలీదనుకుంటాను... మీరు సుమన్ పత్రిక చదవరా" లేదన్నట్లు తలూపాను.

'గృహిణి' తప్పించి మా ఇంట్లో ఏ పత్రికలూ తెప్పించరు.'

'అలాగా వుండండి సుమన్ తెచ్చిస్తాను. అని లేచి వెళ్ళి కన్య కథలు పడిన మేగ్జన్స్ తెచ్చి ముందు వుంచాడు.

"ఎప్పుడు రాస్తుందో ఏమో. కానీ నాకు టైముకి అన్నీ అమరుస్తుంది. నేను లేని వేళల్లో ఏమీతోచనప్పుడు ఈ రచనా వ్యాసంగమే పరమావధిగా పెట్టుకుంది. ఇంత మంచి సాహిత్యం ఆమెలో ఇమిడివుందని నేను గ్రహించలేదు!. నేను చాలా అదృష్ట వంతుణ్ణి.'

## ఇక వ్యాధుల భయం లేదు!

క్యాన్సర్, ఎయిడ్స్ లాంటి భయంకర వ్యాధుల నిర్మూలనకు ఫ్రాన్స్‌కు చెందిన శాస్త్రవేత్తలు "ఆత్మహత్యా జీన్స్" లను సృష్టించారు! ఈ జీన్స్ రోగి శరీరంలో క్యాన్సర్ కణాలవద్ద కొన్ని ఎంజైమ్‌లను ఉత్పత్తి అయ్యేలా చూసి వెంటనే క్యాన్సర్ కణాలను చంపేస్తుంది. ఈ ఎంజైమ్ మరే ఇతర ఆరోగ్య వంతమైన కణాల జోలికి వెళ్లవు! మరి ఈ జీన్స్ అందరకికీ అందుబాటులో అతి త్వరలో వస్తాయని ఆశిద్దాం.

–రంజన

ఆ మాట నన్ను దెబ్బపొడిచి నట్లుగా వుంది. మౌనంగా 'సుమన్' పత్రిక తెరిచాను. అందులో 'తిరిగి రాని వసంతం' అనే కథ కన్య పేరుతో వుంది.

మొదటి చాప్టర్ చదవగానే నాతల గిర్రున తిరిగింది. అది నా రచన! ఇంకా చదివాను. సందేహంలేదు అది నేను వ్రాసిన "చిగురించిన మోడు" అనే పేరుతో కన్య దిద్ది పెట్టిందే!

కన్య వ్రాసిన కథలన్ని చూశాను

"బ్రతుకు తెరువు" "వాహిని", "రాగింగ్"... ఒకటేమిటి అన్ని నా కథలే!

నా కళ్ళు చీకట్లు కమ్మినయ్. అలాగే సోఫాలో చేరబడ్డాను,

నాముఖాన్ని చూస్తూ ఆత్రంగా అడిగాడు జానకీ నాథ్ "ఏమైందీ? వంట్లో బాగో లేదా?"

"అవును... గొంతు తడారి పోయింది. నీళ్ళు తెప్పిస్తే త్రాగాను,

జానకీ నాథ్ కంగారుకు రవి వచ్చి నిలబడ్డాడు.

"రవీ ఆటో తీసుకురా వెళ్దాం" అన్నా.

ఆటో కోసం వెళ్ళే రవిని వారిస్తూ. "ఎందుకూ నా కారులో మిమ్మల్ని దింపి వస్తాను" అన్నాడు జానకీ నాథ్.

"వద్దు రవీ, వెళ్ళి ఆటో తీసుకురా" కొంచం గట్టిగానే చెప్పాను.

ఐదు నిముషాల్లో ఆటో వచ్చింది. నమస్కారమైనా చేయకుండా గబ గబా ఆటో ఎక్కి కూర్చున్నాను.

నాకేమైందో తెలియని జానకీనాథ్ దిగ్భ్ర మగాచూస్తూ వుండిపోయాడు.

ఇప్పుడు అనిపిస్తూ వుంటుంది "స్నేహమంటే ఏమిటీ అని" ఆలో చిస్తూ కూర్చున్న నాకు తెల్ల మేఘాలు వెళ్ళిపోయి వినీలాకాశం మాత్రమే దృగ్గోచరమైంది.

తెల్ల కాయితాన్ని నల్లపర్చాలనే తృష్ణ నాలో ఇంకిపోయింది!❋

ఇదీ జరిగిన కథే!

సియెల్యేం రాజ్

# అందమైన దుర్మార్గుడు

"మర్యాదగాచెప్తున్నాను. రేపుదయం లోగా గుడిసె ఖాళీచేయి. లేదా నీ వస్తువులన్నీ తీసి బయట పారేస్తాను"

"ఏ ఆధారం లేని ఒంటరి దాన్ని ఎక్కడి



రయిసన్‌తో లల్లన్.


కెళ్ళగలను చెప్పండి. ఈ రోజు కాకున్నా రేపో మాపో మీ అద్దె ఇచ్చేస్తాను" ఏడుస్తూ ప్రాధేయ పూర్వకంగా అంది సుమిత్ర.

"నాకదంతా తెలీదు. ఇప్పటికే రెండు నెల్ల అద్దె ఇచ్చేదుంది నువ్వు." కర్కశంగా అన్నాడు ప్రధాన్.

అక్కడున్న గుడిసెలన్నిటికీ అతనే ఓనర్. అతని పేరు ప్రధాన్.

"మీ డబ్బు ఎక్కడికీ పోదు. తప్పకుండా ఇచ్చేస్తాను" మరోసారి అతన్ని కన్విన్స్ చేయడానికి ప్రయత్నించింది సుమిత్ర.

"నేనేమీ వినను. మర్యాదగా ఖాళీ చేస్తావా లేదా?" ఆమె పైపైకి వెళ్తూ అన్నాడు ప్రధాన్.



శాంతాదేవితో లల్లన్. ఒక కొడుకు కూడా పుట్టాడు.

"లేకపోతే ఏం చేస్తావు?"

ఆ మాట వింటూనే ఒక్కసారిగా ఉలిక్కి పడి ఆ మాట వినిపించిన వేపు చూశారు ప్రధాన్, సుమిత్రలు.

ఆరడుగుల ఎత్తు, ఎత్తుకు తగ్గ లావూ మెలి తిరిగిన మీసాలతో హుందాతనం కొట్టొచ్చేలా ఒక వ్యక్తి నించుని ఉన్నాడు.

ఆ వ్యక్తి నేరుగా ప్రధాన్ దగ్గరకొచ్చి కాలర్ పట్టుకున్నాడు.

"నీకసలు బుద్ధీ, జ్ఞానం ఉందా? నిస్సహాయురాలినైన స్త్రీని ఇలాగేనా వేధించడం? ఆవిడ నీ డబ్బు ఇస్తానంటోందిగా, ఒకవేళ ఆవిడివ్వకపోతే పది రోజులు తర్వాత నేనే ఇస్తాను. వెళ్ళిక్కణ్ణించి" గద్దించాడా వ్యక్తి.

నోరు మూసుకుని అక్కణ్ణించి వెళ్ళిపోయాడు ప్రధాన్... ఆ వ్యక్తి ఆకారానికో, మాటలకో భయపడి!

ఆ వ్యక్తి కూడా అక్కణ్ణించి వెళ్ళిపోయాడు. ఆ వ్యక్తి పేరు లల్లన్.

★ ★ ★

మరుసటి రోజు!



ఆరతి, కొడుకుతో లల్లన్.

లల్లన్ సుమిత్ర ఇంటికి వచ్చాడు.

అతన్ని చూడగానే సాక్షాత్తూ ఆ దేవుడే తన ఇంటికి నడిచొచ్చినట్లు అన్పించింది సుమిత్రకి.

సాదరంగా అతన్ని ఆహ్వానించింది.

ఇంట్లోకి వస్తూనే సుమిత్ర కళ్ళలోకి సూటిగా చూస్తూ చెప్పాడు లల్లన్.

"సుమిత్రా! ఇలా ఒంటరిగా ఉంటూ అందరిచేత నువ్వు మాటలు పడుతోంటే నాకు ఎలాగో ఉంది. నీకభ్యంతరం లేకపోతే నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను."

ఆ మాట వింటూనే స్తంభించిపోయింది సుమిత్ర. అది ఆనందమో, ఆశ్చర్యమో ఆమెకి నోట మాట రాలేదు.

ఆమెకి ఇంకా దగ్గరికెళ్ళి, ఆమె చేయిని తన చేతుల్లోకి తీసుకుని అడిగాడు లల్లన్...

"చెప్పు సుమిత్రా నీ నిర్ణయం ఏమిటి?"

ఏమని చెప్పాలో తెలీని సందిగ్ధంలో పడిపోయింది సుమిత్ర.



శ్యామతో లల్లన్.

మగ తోడు లేకుంటే సమాజంలో ఎన్ని ఇబ్బందులు పడాల్సివస్తుందో సుమిత్రకి అనుభవ పూర్వకంగా తెల్సు. తను అన్ని ఇబ్బందులూ, అన్నికష్టాలూ అనుభవించింది. వాటిలోంచి ఎప్పు డెప్పుడు బయట పడతానా అనుకునేది. ఇప్పుడు తనని వెతుక్కుంటూ వచ్చిన అదృష్టాన్ని అందుకోవాలో, వదులు కోవాలో అర్థమవ్వక సతమతమవ సాగింది సుమిత్ర.

"మీకు నా గురించి అంతా తెల్సు. తెల్సికూడా నన్నే ఎందుకు కోరుకుంటున్నారు? మీరు కావాలనుకుంటే ఎంతో మంది అందమైన పెళ్ళికాని అమ్మాయిలు దొరుకుతారు." ఒక్కోపదాన్నినొక్కి



రమాదేవితో...

పలికింది సుమిత్ర.

"దొరుకుతుండొచ్చు... కాని, నాకు మాత్రం నువ్వు దొరికావు" అంటూ సుమిత్రని కౌగిలిలోకి తీసుకున్నాడు లల్లన్.

అతని మాటనీ, కౌగిలిని కాదనడానికి ఏ

కారణం కనిపించలేదు సుమిత్రకి. మౌనంగా అతని కౌగిలిలో ఒదిగిపోయింది.

★ ★ ★

మరుసటి రోజు లల్లన్, సుమిత్ర ఎవరికీ తెలియకుండా గుళ్ళో పెళ్ళి చేసుకున్నారు.

అయితే సుమిత్రకి ఒక 'మగ'తోడు దొరికిందన్న సంతోషం ఎన్నో రోజులు నిలవలేదు.

ఒకరోజు సుమిత్రతో ఊరికెళుతున్నట్లు చెప్పి వెళ్ళిపోయాడు లల్లన్. అంతే నెలరోజులు గడిచి పోయినా అతను మాత్రం తిరిగి రాలేదు.



దేవకని కౌగిలిలో బంధించిన లల్లన్.

సుమిత్ర ఆందోళనగా లల్లన్ కోసం ఎదురు చూడసాగింది.

"సుమిత్రా! ఈ మధ్య అసలు కనిపించడమే మానేశావు?" మార్కెట్‌లో కూరగాయలు కొంటున్న సుమిత్రని అడిగింది లక్ష్మి.

"ఫ్యాక్టరీకి వెళ్ళడం, రావడంతోనే సరి పోతుంది. ఈ మధ్య పెళ్ళి కూడా చేసుకున్నాను. ఇంతకూ నువ్వెలా ఉన్నావు?" అడిగింది సుమిత్ర...సంతోషంగా.

"ఏమిటి పెళ్ళి చేసుకున్నావా? ఎవర్ని?" పట్టలేని ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచింది లక్ష్మి.

"లల్లన్ అని మన సెక్టర్‌లోనే ఉంటాడు'



ఇద్దరు పిల్లల దేవవతిని వలలో వేసుకున్నాడు లల్లన్.

ఒకింత సిగ్గుపడుతూ చెప్పింది సుమిత్ర.

"లల్లన్‌ని పెళ్ళి చేసుకున్నావా? పదిహేను రోజుల క్రితం లల్లన్ తారని పెళ్ళి చేసుకుని మన సెక్టర్‌లోనే కాపురం పెట్టాడు."

లక్ష్మి చెప్పింది విని కొయ్యబారిపోయింది సుమిత్ర.

"నిజం సుమిత్రా! నేను చెబుతుంది అబద్ధం అనిపిస్తే మన సెక్టర్‌లోని ఆరో నెంబర్ ఇంటికెళ్ళి చూడు. నీకే తెలుస్తుంది." అంటూ వెళ్ళిపోయింది. లక్ష్మి.

చాలాసేపటి వరకు అలాగే, అక్కడే నిల్చుండి పోయింది సుమిత్ర.

దాదాపు పది నిమిషాల తరువాత ఆ స్థితి నుంచి తేరుకుని తార ఇంటికి వెళ్ళింది. ఇంట్లో తారతో కబుర్లు చెబుతూ కనిపించిన లల్లన్‌ని చూస్తూనే మండి పడింది సుమిత్ర.

అదేమీ పట్టించుకోకుండా నవ్వుతూ అడిగాడు లల్లన్.

"రా సుమిత్రా! ఎలా ఉన్నావు?"

అతని మాటలు వింటూనే కోపంతో ఆపాదమస్తకం కంపించి పోయింది సుమిత్ర. తన కొచ్చిన కోపాన్ని కంట్రోల్ చేసుకోలేక అతనిపై తిట్ల వర్షం కురిపించడం ప్రారంభించింది.

సుమిత్రతో కయ్యానికి కాలు దువ్వింది తార. లల్లన్, తార కలిసి సుమిత్రని ఇష్టమొచ్చినట్లు తిట్టి, కొట్టి అక్కణ్ణుంచి తరిమేశారు.

తన సర్వస్వం అనుకున్న లల్లన్ ఆలా



సామరతో..

మారిపోయి, తనని తిట్టి, కొట్టడంతో ఏం చేయాలో అర్థంకాక నేరుగా పోలీస్ స్టేషన్‌కి వెళ్ళింది సుమిత్ర.

ఆమె చెప్పిందంతా శ్రద్ధగా విని కేసుఫైల్ చేసుకున్నాడు నోయిడా ఏరియా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి.పి.ఎస్. చౌహాన్. తక్షణం నలుగురు కానిస్టేబుల్స్‌ని పంపించి లల్లన్‌ని అరెస్ట్ చేశాడు. 18 ఆగస్ట్ 94న లల్లన్ అరెస్ట్ చేయబడ్డాడు. అతని నిజస్వరూపం తెలుసుకున్న పోలీసులు, నోయిడా ప్రజలు ఆశ్చర్యచకితులే కాదు దిగ్భ్రాంతికి గుర య్యారు.

లల్లన్ అసలు పేరు లల్లన్ ప్రసాద్. ఉరఫ్ యాసిన్ ఖాన్, ఉరఫ్ కల్లు, ఉరఫ్ ప్రసాద్.,

లల్లన్ చిన్నప్పటి నుంచీ జల్సా పురుషుడిగా పెరిగాడు.

లల్లన్‌కి యుక్త వయసు వచ్చేక 'బేలా' అనే స్త్రీతో వివాహం జరిపి తమ బరువు బాధ్యతలు తీర్చుకున్నారు అతని తల్లిదండ్రులు. అక్కడి నుంచే లల్లన్ కథ ప్రారంభమైంది.

బాంథాలో తన భార్యని వదిలేసి బ్రతుకు దెరువు వెతుక్కుంటూ ఢిల్లీ చేరాడు లల్లన్. చిన్న చిన్న పనులు చేస్తూ, చేస్తూ నోయిడా ఏరియాలోని ఫ్యాక్టరీలలో మంచి గుర్తింపుని సంపాదించుకున్నాడు.

అతని గుర్తింపుతోపాటు అతనిలోని జల్సా పురుషుడు కూడా పెరగసాగాడు. తన ఆకర్షణీయమైన



సుమిత్రతో లల్లన్.

పర్సనాలిటీ, వాక్చాతుర్యంతో అక్కడ ఫ్యాక్టరీలలో పనిచేసే అమ్మాయిలని ట్రాప్ చేసి, పెళ్ళి అనే ముసుగు తొడిగి తన కోరికలని తీర్చుకోసాగాడు లల్లన్. ఒక స్త్రీ మోహం మొత్తగానే ఇంకో స్త్రీని ట్రాప్ చేయడం ప్రారంభించాడు.

లల్లన్ వలలో చిక్కిన స్త్రీల లిస్ట్ ఈ విధంగా ఉంది. సుమిత్రాదేవి, రయిసన్, శాంతిదేవి, రమాదేవి, దేవవతి, వినితా, సామర, శ్యామ, దేవకి, ఆరతి.

లల్లన్ తను సంబంధం ఏర్పరుచుకున్న ప్రతి స్త్రీతో చక్కగా ఫొటో దిగేవాడు. ఇలా చేసి ఆ స్త్రీకి అనుమానం రాకుండా జాగ్రత్త పడేవాడు. పోలీసుల



వినిత తో...


ఇన్వెస్టిగేషన్‌లో ఎన్నో ఫోటోలు బయట పడ్డాయి.

ఎఫ్.ఐ.ఆర్. నెం. 771/94., ఐ.పి.సి 420 సెక్షన్ ప్రకారం లల్లన్ పై కేసు నమోదు చేసి కోర్టుకి పంపించారు పోలీసులు. ❄ ❄

# ఎక్స్‌ప్లాయిటేషన్

ఆదూరి వెంకట సీతారామ మూర్తి

కూటికిలేని బీదవాడి జీవితం ఎంత నికృష్టంగా వుంటుందో... కాయకష్టం మీద ఏపూటకాపూటే గడిచేవాడి పూరి గుడిసె జీవితం, వాడి నిజాయితీ, అమాయకత్వం అన్నిరకాలుగానూ అందరిచేత దోపిడీకి గురయ్యే వాడి శ్రమశక్తీ- ఈ విషయాలన్నీ కథల్లో ప్రస్తావిస్తూనే - కథలోనూ కథనంలోనూ కొత్త



ఉదయకిరణాలు పూర్తిగా విచ్చుకోలేదు. వీధివైపు ఆరు బయట కేన్ కుర్చీలో కూర్చొని భారతి ఇచ్చిన ఫస్ట్‌కోటా కాఫీ తాగుతూ రాత్రి పూర్తిచేసిన కథకు తుది మెరుగులుదిద్దుతున్నాను